
# చదువుకున్న మూర్ఖుడు



కాకాని కమల

ఆపరేషన్ థియేటర్ తలుపులు మూసుకున్నాయి. బయట ఎర్ర లైటు వెలుగుతోంది. థియేటర్ లోపల అరుణకి డా॥అమృతవల్లి స్టమక్ వాష్ చేస్తోంది. థియేటర్ ముందున్న వరండాలో బెంచీల మీద అరుణతల్లి రమణమ్మ, చెల్లెళ్ళు దిగాలు పడి కూర్చున్నారు. అరుణ తమ్ముడు మధుకుమార్ ఊళ్ళోనే వున్న మేనమామని పిలుచుకురావటానికి వెళ్ళాడు.

సమయానికి రమణమ్మ భర్త ఊళ్ళో లేడు క్యాంప్ వెళ్ళాడు. ఇంకో నాలుగు రోజులకి గాని రాడు. ఇంతలో, ఇంత ప్రమాదం ముంచుకుని వచ్చింది. తండ్రి ఇంట్లో లేని సమయం చూసి ఇరవై నాలుగేళ్ళ అరుణ నిద్రమాత్రలు మింగింది.

ఎన్ని మాత్రలు మింగిందో తెలియదు. మింగి ఎంతసేపు అయ్యిందో తెలియదు. తెల్లవారు ఝామున నాలుగు గంటల ప్రాంతంలో అరుణ పడుకున్న గదిలోంచి 'భళ్ళు'మన్న పెద్ద శబ్దం రీ సౌండ్‌గా వినిపించింది. చిన్న బీరువా మీద పెట్టిన గాజు ఫ్లవరువేజుని పిల్లి దబ్బున పడదోసింది. గాజు తొట్టి ధభీమని కింద పడ్డ ఆ శబ్దానికి పక్క గదిలో వున్న అరుణ తమ్ముడు మధు వులిక్కి పడ్డాడు. అప్పుడే నిద్ర లేచి మార్నింగ్ ఎక్సర్‌సైజుకి గ్రౌండుకి వెళ్ళబోతున్న మధుకుమార్ గబగబా పక్కనే అరుణ పడుకున్న గదిలోకి వచ్చి పెద్ద లైటు వేశాడు.

నల్లగండు పిల్లి బీరువా మీద పెట్టిన బ్రెడ్ ప్యాకెట్టు నోట కరచుకుని కిటికీలోంచి పారిపోతోంది. ఆ దూకటంలో గాజు పూల తొట్టి కింద పడి భళ్ళున శబ్దం వచ్చింది. ఆ శబ్దానికి గబగబా అక్క గదిలోకి వచ్చాడు.

చీకటిగా వున్న గదిలో లైటు వేస్తూనే మధుకుమార్ వెర్రి కేక పెట్టాడు.

నల్లపిల్లిని, పగిలిన గాజు తొట్టిని చూసి కాదు. కిటికీ పక్కనే మంచం మీద పడుకున్న అక్క అరుణను చూసి గుండె చెదిరినట్లు వెర్రికేక పెట్టాడు. ఆమె పడుకున్న భంగిమ చాలా అసహ్యంగా, భయానకంగా ఉంది.

అరుణ మంచంలో అడ్డంగా పడి వుంది. ఆమె చేతులు తల మంచం పట్టి మీద నుంచి జారి వేలాడుతున్నాయి. ఆమె ఒంటి మీద దుస్తులు అస్తవ్యస్తంగా చెదిరి వున్నాయి. ఆమె పయిట కింద జీరాడుతోంది. ఆమె కళ్ళు సగం

## సి.వి.ఎన్.ధన్ అస్తమయం



ప్రముఖ విద్యావేత్తగా, ఆంధ్రప్రదేశ్‌లో రెసిడెన్షియల్ కళాశాలలని ప్రప్రథమంగా ప్రారంభించటం ద్వారా విద్యారంగంలో ఒక కొత్త వరవడిని సృష్టించిన శ్రీ సి.వి.ఎన్. ధన్ ఆగస్టు 7వ తేదీన బెంగుళూరులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అంతిమశ్వాస విడిచారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు. శ్రీ ధన్ అసలు పేరు చెన్నావఝుల విశ్వనాథం. ఈయనకి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గుంటూరులో **1956**లో రవి ట్యూటోరియల్స్‌ని ప్రారంభించి కొద్ది కాలంలోనే దానిని కళాశాల స్థాయికి తెచ్చారు. శ్రీధన్‌కి దేశ విదేశాలలో శిష్యులు వేల సంఖ్యలో వున్నారు. ఆయన మృతికి ఎందరో తమ సంతాప సానుభూతులని తెలియచేశారు. ఆగస్టు 8న గుంటూరులో ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు జరిగాయి. **(ఐ.వి)**

తెరుచుకున్నాయి. ఆమె నోరు సగం తెరుచుకుంది. నోటి పక్క నుంచి చొంగ జారుతోంది.

అక్కని ఆ భంగిమలో చూస్తూనే "అమ్మా" అంటూ వెర్రికేక పెట్టాడు మధుకుమార్.

ఆ కేకకి ఇంటి కప్పు అదిరినట్లయి హాల్లో పడుకున్న తల్లి, చెల్లెళ్ళు త్రుళ్ళిపడినట్లు ఒక్క ఉదుటున గదిలోకి వచ్చిపడ్డారు.

వాళ్ళు అరుణని చూస్తేనే వెర్రికేకలు పెట్టారు.

అప్పటికే అరుణ ఒళ్ళు చల్లగా వుంది. నల్లగా కమిలింది. ఎంత పిలిచినా పలకటం లేదు. కళ్ళు తేలబడ్డాయి. నాడి బలహీనంగా కొట్టుకుంటోంది.

మధుకుమార్ అనుమానంతో నాయనమ్మ నిద్రమాత్రల డబ్బా చూశాడు. అది ఖాళీగా వుంది.

అతనికి పరిస్థితి అర్థమయింది.

క్షణాల్లో అరుణని నర్సింగ్‌హోమ్‌కి తెచ్చారు. డా॥అమృతవల్లి వాళ్ళకి చాలా కాలంగా తెలుసున్న డాక్టరమ్మ. అందుకే వెంటనే అరుణని అడ్మిట్ చేసుకుని ట్రీట్‌మెంట్ మొదలెట్టింది...

* * *

అరుణకి మూడేళ్ళ క్రితం పెళ్ళయింది. ఆమెకి ఇంకా పిల్లలు లేరు. అరుణ ఇరవై రోజుల క్రితం హఠాత్తుగా బ్యాగ్ తీసుకుని పుట్టింటికి వచ్చింది.

వచ్చినప్పటి నుంచీ ఎలాగో ఉంటోంది.

భార్యా, భర్త తగాదా పడ్డారని, అత్తతో కూడా పోట్లాట జరిగిందని ఆమె మాటల వల్ల అర్థమయింది.

రమణమ్మ మనసాగక అరుణని గుచ్చి గుచ్చి అడిగితే "ఇంక తను అత్తింటికి వెళ్ళనని, ఇక్కడే ఉంటూ ఏదన్నా ఉద్యోగం చూసుకుంటానని" అంది అరుణ.

రమణమ్మ భర్త శేషగిరిరావు అన్నాడు "అరుణని మరీ మరీ గుచ్చిగుచ్చి అడక్కు. నెమ్మది మీద విషయం కనుక్కుందాం. ఇప్పుడు నాకు ఆఫీసులో బాగా పని ఒత్తిడి వుంది. రెండు రోజుల్లో అర్జంటుగా క్యాంపు వెళ్ళాలి కూడా. నేను టూరు నుంచి వచ్చాక నెమ్మదిగా అసలు విషయం మాట్లాడుతాను" అన్నాడు అరుణ తండ్రి శేషగిరిరావు. అందుకనే రమణమ్మ కూడా కూతుర్ని ఇంకేది గుచ్చి అడగలేదు.

కానీ నోరు ఆగక సమయం చిక్కినప్పుడల్లా "అసలేం జరిగిందే?" అంటూనే వుంది.

"చిన్నతనం. భార్యాభర్తల మధ్య ఏదన్నా తగాదా వచ్చి వుంటుంది. పైగా కలివిడి సంసారం. అత్త, ఆడబిడ్డలు, మరుదులు...ఎవరన్నా ఏమన్నా అన్నారేమో. నెమ్మదిగా సర్ది చెప్పి అరుణని అత్తింటికి పంపచ్చు" అనుకుంది రమణమ్మ. కాని ఇంతలోనే పుట్టి మునిగినట్లు హఠాత్తుగా ఎవరికి అనుమానం రాకుండా రాత్రి నిద్రమాత్రలు మింగింది. అసలు అంత దూరం ఆలోచించలేదు రమణమ్మ.

ఇంతకు ముందు కూడా అత్త ఏదో అందని అలిగి పుట్టింటికి వస్తే సర్ది చెప్పి తిరిగి అరుణని పంపించాడు. ఇప్పుడు అలాగే అనుకుంది. సమయానికి కొడుకు మధుకుమార్ చూడబట్టి అరుణని హాస్పటల్‌కి తెచ్చారు.

పొద్దున్నే నల్లపిల్లి శకునం మంచిది కాదంటారు. కాని ఆ పిల్లే తన కూతురు ప్రాణం కాపాడింది అనుకుంది. రమణమ్మ ఆపరేషన్ థియేటర్ ముందు వరండాలో బెంచి మీద కూర్చుని కన్నీళ్ళు తుడుచుకుంటూ.

అంతలో థియేటర్ బయట వెలిగే ఎర్రలైటు ఆరి పచ్చలైటు వెలిగింది.

కొద్ది నిమిషాల తర్వాత థియేటరు తలుపులు తెరుచుకున్నాయి. డా॥ అమృతవల్లి చిరునవ్వుతో ఇవతలకి వచ్చి చెప్పింది. "భయపడాల్సిన అవసరం ఏం లేదు. మాత్రలు ఎక్కువ మోతాదులోనే మింగింది. కాని సమయానికి చూడబట్టి సరిపోయింది. ప్రాణాపాయం తప్పింది. కాని ఆమెకి చాలా రెస్ట్ కావాలి. ఊరికే మీరంతా వెళ్ళి రెండు క్షణాలు పలకరించి వచ్చెయ్యండి. ఇప్పుడు ఆహారం కూడా ఏం పెట్టొద్దు. బెడ్ మీదికి తీసుకెళ్ళి పడుకోబెడతాం. ఒక పూటంతా కంప్లీట్ విశ్రాంతి కావాలి అరుణకి. రాత్రికి లైట్‌ఫుడ్ తినిపిద్దురు గాని..."డాక్టరమ్మ ఆపేక్షగా రమణమ్మ భుజం తట్టింది.

"ఏం పర్వాలేదు కదా డాక్టరమ్మా"

"ఏం ఫరవాలేదు. ప్రాణ గండం తప్పింది. అరుణ నాకు పరాయి పిల్ల కాదు. చిన్నప్పట్నుంచీ తెలిసిన అమ్మాయి. విషయం ఏమిటో నేను నెమ్మది మీద కనుక్కుంటాను. మీరు మాత్రం అనవసరపు ప్రశ్నలతో ఆ అమ్మాయిని మళ్ళీ ఉద్రేకపెట్టకండి" అంది, తన చాంబరులోకి వెళ్ళిపోతూ డాక్టరమ్మ. అరుణని వార్డులో స్పెషల్ రూములోకి తెచ్చి పడుకోబెట్టారు.

అప్పుడే రమణమ్మ అన్నయ్య శంకరయ్య, వదినమ్మ కోటేశ్వరి కూడా వచ్చారు.

అంతా వెళ్ళి అరుణని ఆపేక్షగా పలకరించి పళ్ళు బిస్కట్లు లాంటివి పక్కన పెట్టి కొంచెం సేపు కూర్చుని వచ్చేశారు. వాళ్ళు సాయంత్రం వస్తామని ఒక రోజంతా విశ్రాంతి ఇవ్వమని డాక్టరమ్మ చెప్పిందని అరుణని బుజ్జగించి ఇంటికి వచ్చేశారు.


* * *

సాయంత్రం నాలుగు దాటుతోంది. డా॥అమృతవల్లి రౌండ్సుకి వచ్చింది. మిగతా అందరి పేషంట్స్‌ని పలకరించి ఆఖర్న అరుణగదికి వచ్చింది. తేటబట్ట ముఖంతో వున్న అరుణని చూసి చిరునవ్వుతో పలకరించి ఆ మాట ఈ మాట అయ్యాక స్నేహభావంగా అడిగింది.

"అరుణా! చిన్నప్పట్నించి నువ్వు నాకు తెలుసు. ఎంతో ధైర్యంగా వుండే అమ్మాయివి. ఎందుకింత పిచ్చి పని చేశావ్? నీకు మీ ఆయనకి మధ్యనేమిటి అసలు గొడవ?" డా॥ అమృతవల్లి స్వతంత్రంగా గుచ్చి గుచ్చి అడిగాక మనసు విప్పి ఇలా చెప్పింది.

* * *

అరుణకి పెళ్ళి అయి మూడేళ్ళు అయ్యింది. ఇంకా పిల్లలు కలగలేదు. ఒకసారి మాత్రం మూడు నెల్ల గర్భస్రావం అయ్యింది. ఆ తరువాత



మళ్ళీ అసలు గర్భం కూడా రాలేదు. పైగా రజస్వల అయినప్పటి నుంచి కూడా బహిష్టు సమయంలో విపరీతంగా పొత్తి కడుపు నొప్పి వచ్చేది. అరుణ హాస్టల్‌లో వుండి చదువుకుంది. ఆమెకి నొప్పి వచ్చినప్పుడు అక్కడి హాస్టల్ పానల్ డాక్టరమ్మ అరుణని పరీక్ష చేసి ఆ బహిష్టు నొప్పి చాలా మంది స్త్రీలకి సహజమేనని "మెఫ్టాల్-500" బిళ్ళలు ప్రతి ఎనిమిది గంటలకి ఒకటి చొప్పున నొప్పి తగ్గే వరకూ వేసుకోమంది.

ఆ పొత్తి నొప్పి అరుణకి ఒక్కోసారి నెలసరికి రెండు మూడు రోజుల నుంచి వచ్చేది. ఒక్కోసారి నెలసరి సమయంలో వచ్చేది. కాని భరించలేనంతగా వచ్చేది. ఆ నొప్పి తగ్గటానికి శాశ్వతంగా మందులు లేవని "మెఫ్టాల్-500" బిళ్ళలు వాడటం ఒక్కటే మార్గం అని డాక్టర్ చెప్పింది. శెలవులకి అరుణ ఇంటికి వచ్చినప్పుడు రమణమ్మ కూడా కూతురికి ఏవో గృహవైద్యం, చిట్కా వైద్యం చేయించేది. అరటి పండులో జిల్లేడు పాలు పిండించి కూడా అరుణ చేత మింగించింది. కాని అరుణకి పొత్తి నొప్పి తగ్గలేదు. కొందరికి పెళ్ళి అయ్యాక బహిష్టు సమయంలో వచ్చే పొత్తి నొప్పి తగ్గుతుందనేది అరుణ బామ్మ.

కాని అరుణకి పెళ్ళయి కాపురానికి వెళ్ళాక కూడా ఆ నొప్పి తగ్గలేదు. ఎక్కువయింది. సరికదా దానికి తోడు జ్వరం, సన్నగా ఒణుకు కూడా రాసాగాయి. నెలసరి వస్తుందంటే యమగండంగా తయారయింది అరుణ పరిస్థితి.

ఆ గడ్డు పరిస్థితిలోనే ఒకసారి అరుణ నెల తప్పింది. కాని రెండు వెళ్ళి మూడవ నెల రాగానే గర్భస్రావం అయ్యింది. అప్పుడు అరుణ అత్తగారు ఆవిడకి తెలుసున్న మంత్రసాన్ని పిలిపించి గర్భస్రావం చేయించి పసరు మందు వేయించింది. ఆ తరువాత వారం రోజులకి అరుణ కులాసాగానే లేచి తిరిగింది. కాని ఆ మంత్రసాని ఏం చెప్పిందో ఏమోగాని అప్పట్నుంచి అరుణ అత్తగారి ధోరణి బాగా మారిపోయింది. అరుణ భర్తకి కూడా ఏదో నూరి పోసింది.

రాను రాను అరుణకి నెలసరి పొత్తి నొప్పి ఎక్కువ కావడం, కొత్తగా దాంతో పాటే జ్వరం, వణుకు రావడంతో అరుణ అత్తగారు సూటిపోటి మాటలతో అరుణని చిత్రవధ చెయ్యటం, సాధించడం, మానసికంగా ఆమెని తూట్లు పొడవటం ఎక్కువయింది. ఆ విషం అరుణ భర్తకి కూడా బాగా నూరిపోసింది.

అరుణ తల్లిదండ్రులకి దూరంగా హాస్టల్‌లో వుండి చదువుకుంది. ఆ సమయంలో పెద్దల అదుపు లేక అరుణ విచ్చలవిడిగా మగవాళ్ళతో తిరిగి వుండవచ్చుని, ఆ కారణంగా అరుణకి 'గనేరియా' వంటి సుఖవ్యాధులు సోకి వుండవచ్చని, మందులు వాడి వుంటుందని అటువంటి స్త్రీలలోనే బహిష్టు సమయంలో ఇలా కడుపు నొప్పి, జ్వరం, వణుకు లాంటి లక్షణాలు వస్తాయని పిల్లలు కలగక పోవటానికి కారణం కూడా అలా చెడు తిరుగుళ్ళే కారణం అని, ఆ చదువుకునే రోజుల్లోనే అరుణ గర్భ నిరోధ మాత్రలు వాడి వుండవచ్చుని, అరుణ అత్తగారు అభిప్రాయపడింది. కొడుక్కి విషం ఎక్కించింది. అరుణ నొప్పి వస్తే వేసుకునేందుకు ఎప్పుడు పర్సులో "మెఫ్టాల్-500" సిద్ధంగా వుంచుకుంటుంది. డాక్టరమ్మ అలా వుంచుకోమని చెప్పింది. కాని అరుణ అత్తగారు అరుణ ప్రవర్తన చదువుకునే రోజుల్నుంచి మంచిది కాదని, అందుకే ఆ రకమైన తిరుగుళ్ళకి సంబంధించిన మాత్రలు జాగ్రత్తలు అరుణకి తెలుసునని అభిప్రాయపడింది. అక్కడితో ఆగక పెళ్ళికి ముందే అరుణ గర్భస్రావాలు చేయించుకుందని, అడ్డమైన మందులు వాడిందని అందుకే నెలసరి సమయంలో ఆ పొత్తి నొప్పి, జ్వరం, వణుకులాంటి లక్షణాలు వస్తాయని సాధించడం మొదలుపెట్టింది. అరుణ భర్త ముందు, అరుణ మామ, మరదలు, ఆడబిడ్డల ముందు కూడ అత్త వాగ్ధోరణి అలాగే మారిపోయింది.

అరుణ భర్త అదంతా నమ్మాడు. "నీకు పెళ్ళికి ముందే ఎవరితోనో పరిచయం వుంది. నీకు నా మీద అందుకే మోజు లేదు. పడక గదిలో కూడా నువ్వు నాతో సరిగ్గా ప్రవర్తించక పోవటానికి అదే కారణం" అని నిందలు వెయ్యసాగాడు.

రోజురోజుకీ అత్త, భర్తల నుంచి ఈ రకమైన పోరు, నిరసన, సాధింపు అరుణకి ఎక్కువయిపోయాయి.

ఆ మంత్రసాని అరుణ అత్తకి ఏదో చెప్పింది. అప్పట్నుంచీ అరుణ బ్రతుకు అత్తింట నరకమయింది. అరుణ మీద భర్తకి ఎన్నో అనుమానాలు శంకలు బయలుదేరాయి. "నీకు

## బ్యాక్ టు పెవిలియన్

*షారూఖ్ ఖాన్ వీపు నెప్పితగ్గటానికి మూడు నెలల ట్రీట్‌మెంట్ తీసుకుని తిరిగి బాలీవుడ్ చేరుకున్నాడు. లండన్‌లో చికిత్స పొందిన షారూఖ్ ఇప్పుడు ఇంతకు ముందు కంటే ఉత్సాహంగా ఉన్నాడట. దేవదాస్ చిత్రం తన కెరీర్‌లో మర్చిపోలేనిదని, ఆ విజయం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని చెబుతున్నాడు. దిలీప్ కుమార్ కంటే షారూఖ్ దేవదాస్ పాత్రలో బాగా రాణించాడని బాలీవుడ్ సమాచారం.*

## వెరీ క్యూట్ బ్రదర్స్

*ఈ మాట అన్నది ఎవరో తెలుసా? ప్రియులను మార్చడంలో ఆరి తేరిన రాణీముఖర్జీ. ఎవరైనా సరే, సినిమా ఇండస్ట్రీలో మస్కా కొట్టడం రాణీముఖర్జీ నుంచి నేర్చుకోవాల్సిందే అంటున్నారు బాలీవుడ్ ప్రముఖులు. ఒక పార్టీలో రాణీముఖర్జీ సన్నీ బ్రదర్స్‌తో మీ దేవోల్ బ్రదర్స్ చాలా క్యూట్‌గా ఉంటారు. అవకాశం లభించాలేగానీ, మీరిద్దర్నీ పెళ్ళి చేసుకునేదాన్ని అందట. (ఏమైనా రాణీ తెలివి అమోఘం. సన్నీ తీసే సినిమాల్లో ఛాన్స్ కోసమే అలా మస్కా కొట్టిందన్నమాట.)*



పెళ్లికి ముందే ప్రేమవ్యవహారాలున్నాయి. గర్భస్రావాలు అయ్యాయి. అవన్నీ దాచి మీవాళ్ళు నిన్ను నాకు అంటగట్టారు. నీ కడుపునొప్పికి, వణుకుకు అదే కారణం. పడక మీదికి కూడా నీవు సరిగా నాతో వుండవు" అంటూ నిత్యం అరుణని భర్త వేధించసాగాడు.

అరుణకి విడాకులు ఇస్తానన్నాడు. ఆయనకి పిల్లలు కావాలిట. అరుణవల్ల పిల్లలు పుట్టినా ఆయనకు మనశ్శాంతి వుండదట. అరుణకి నిత్యం నరకం చూపించసాగాడు భర్త శేఖర్.

ఆ బాధ భరించలేక అరుణ పుట్టింటికి వచ్చింది.

కాని తన సమస్య పుట్టింటి వారికి మాత్రం ఏమని చెప్పగలదు?

పెద్దవాళ్ళు సామరస్యం చేసి సంసారం చక్కచేసిన అరుణ భర్త మనసులో పడ్డ విషబీజం పెరగకుండా వుంటుందా?

ఒకప్రక్క ప్రాణాల్ని తోడేసేలా భరించలేని కడుపు నొప్పి, మరొక పక్క అనుమానంతో వేధించే భర్త.

అరుణని భర్త వదిలేశాడని తెలిస్తే పుట్టింటికి అప్రదిష్ట. తరువాత ఆడపిల్లలకి కూడా ఆ కళంకం అంటవచ్చు.

ఈ రకమైన మానసిక వ్యధతో అరుణ నిద్ర మాత్రలు మింగింది...

* * *

అరుణ చెప్పింది విన్న డా॥అమృతవల్లికి నవ్వాలో బాధపడాలో అర్థం కాని అయోమయం ఏర్పడింది. అరుణ అమాయకతకి, ఆమె భర్త మూర్ఖతకి గొప్ప జాలేసింది.

ప్రేమగా అరుణ తల మీద చెయ్యేసి నిమురుతూ చెప్పింది. "అరుణా! దిగులు పడకు. నాటు మంత్రసానులు, నాటు వైద్యుల దగ్గరకి వెడితే పరిణామాలు ఇలాగే వుంటాయి. నీ మీద నింద వేసిన మీ ఆయన చదువుకున్న మూర్ఖుడు. పిరికితనంగా నువ్వు ప్రాణాలు తీసుకోవాలనుకోవటం అంతకంటే నీ మూర్ఖత్వం. మీ అత్త..." అంటూ అమృతవల్లి ఏదో అనబోతుంటే గది గుమ్మం దగ్గర అలికిడి అయ్యింది. ఓరవాకిళ్ళుగా వున్న తలుపులు తెరుచుకుని అరుణభర్త శేఖరు, అత్త తాయారమ్మ, అరుణ తల్లి రవణమ్మ చేతిలో పళ్ళ బుట్టలతో లోనికి వచ్చారు.

అరుణని నర్సింగ్ హోమ్‌లో చేర్చగానే మధుకుమార్ అరుణ భర్తకి ఫోన్ చేసి విషయం చెప్పాడు. కోడలు మీద ప్రేమ లేకపోయినా తన మీదికి ఏం అపవాదు ముంచుకొస్తుందోనని తాయారమ్మ కొడుకు శేఖర్ని తీసుకుని వచ్చింది.

"ఏమిటే అరుణా! ఎందుకే ఇంత అఘాయిత్యం చేశావ్? నిన్ను ఎవరేం అన్నారని? విషయం ఫోనులో వినగానే నాకు కాళ్ళు చేతులు ఆడలేదు. రెక్కలు గట్టుకొని వచ్చాం" అంటూ బుడి బుడి దీర్ఘం తీస్తూ తాయారమ్మ అరుణని అక్కున చేర్చుకుంది.

"ఏం జరిగింది డాక్టర్? ఇంతకీ అరుణకి ఎలా వుంది?" అన్నాడు శేఖర్ ముఖానికి చిరునవ్వు పులుముకుంటూ. అమృతవల్లి కొంచెం గంభీరంగా అంది. "ఇప్పటికేం కాలేదు. సమయానికి వైద్యం జరగబట్టి ఆమె బ్రతికింది. లేకపోతే నిష్కారణంగా ఒక అమాయకురాలి ప్రాణాలు బలి తీసుకునుండేవారు మీరు......"

"నేనా?" శేఖర్ బిత్తరపోయాడు.

"అవును. ఆమె చావుకి మీరే బాధ్యులు అయి వుండేవారు. మీ అమ్మగారు పూర్వకాలం ఆవిడ. చదువుకోలేదు. కాని మీరు ఇంత చదువుకొని అరుణని అలా నిందలు వెయ్యడం భావ్యమేనా?" సూటిగా నిలదీసింది.


శేఖర్ ఖంగుతిన్నట్లు బిత్తరచూపులు చూశాడు. "అరుణ నాకంతా చెప్పింది" అంది డాక్టర్. మందలిస్తున్నట్లు తయారమ్మని, శేఖర్ని చూస్తూ అంది "మీకు తెలియకపోతే వైద్యుడ్ని సంప్రదించి వివరంగా తెలుసుకోవాలి. అంతేగాని ఏదో గాలి కబుర్ల వల్ల తెలిసింది, విన్నదే నిజం అనుకుంటే ఎలా? నాటు మంత్రసానులకి వైద్య శాస్త్రం గురించి ఏం తెలుసు? మంత్రసానులు చెప్పింది నమ్మి భార్యల్ని హింసించటం మీలాంటి విద్యావంతులకి తగదు శేఖర్..."

"డాక్టర్...అది కాదు...అసలు......."అంటున్న అతన్ని వారించింది.

"నాకేం చెప్పొద్దు శేఖర్. నేను చెప్పేది మీరు వినండి. స్త్రీలకి నెలసరి సమయంలో పొత్తి కడుపు నొప్పి సర్వసాధారణం. కొంతమంది స్త్రీలకి కొద్దిగా వుంటే మరికొందరి స్త్రీలకి ఈ నొప్పి చాలా ఎక్కువగా భరించరానిదిగా ఉంటుంది. బహిష్టు సమయంలో చాలా మంది స్త్రీలు పొత్తి కడుపు నొప్పితో బాధపడతారు. పొత్తి కడుపు నొప్పి వస్తే ఆ నొప్పి గర్భాశయం పేగు వాపువల్లే అనుకుంటారు. ఎందుకంటే పొత్తి కడుపులోనే గర్భాశయం ఓవరీస్ వుండటం కారణం.

కాని కొన్ని సందర్భాల్లో గర్భాశయం, "ఓవరీస్" ప్రమేయం లేకుండా పై కడుపులో వచ్చే నొప్పి పొత్తి కడుపు నొప్పిగా అనిపించవచ్చు. దీనినే "రిఫర్డ్‌పెయిన్" అంటారు. పై కడుపులో పసరు తిత్తి వాచినా, ఎపండిక్స్ వాచినా ఆ నొప్పి అక్కడ తెలియకుండా పొత్తి కడుపులో బాధ అనిపిస్తుంది. అలాగే పై కడుపులో పేగులు మెలిపడ్డా, మూత్రపిండాలు వాచినా అక్కడ కాకుండా పొత్తి కడుపులో నొప్పి అనిపించవచ్చు.

నెలనెలా బహిష్టు వచ్చినప్పుడు పొత్తి కడుపు బిగదీయడం, నొప్పి రావడం ఎందరిలోనే సహజం. ఈ నొప్పి సరిగ్గా బహిష్టు రావడానికి 1,2రోజులు ముందు నుంచే వుండొచ్చు. లేదా బహిష్టుతో ప్రారంభం కావచ్చు. ఇటువంటి వారు "మెఫ్టాల్-500" బిళ్ళలు ప్రతి ఎనిమిది గంటలకి ఒకటి చొప్పున నొప్పి తగ్గేనరకు వేసుకోవాలి. మిస్టర్‌శేఖర్, మీ భార్య అంతే చేసింది. ఆ చెయ్యటం కూడా వాళ్ళ హాస్టల్ పానల్ గైనకాలజిస్టు అడ్వైజ్‌తోనే చేసింది" అంది అమృతవల్లి సూటిగా శేఖర్ని, అతని తల్లిని



చూస్తూ.

ఆ చూపు వాడి ముల్లులా తోచి తలదించుకున్నాడు శేఖర్. అమృతవల్లి మళ్ళీ అంది "బహిష్టులో వచ్చే నొప్పి శాశ్వతంగా రాకుండా పోయే మందులు లేవు. నొప్పి కలిగినపుడు నెలనెలా పైబిళ్ళలు వాడడం ఒక్కటే మార్గం. బహిష్టుతో సంబంధం లేకుండా కూడా పొత్తి కడుపులో కొందరికి నొప్పి వస్తుంది. దీనికి గర్భాశయం లోపల వుండే వ్యాధులు కారణం.

ఎక్కువ మందిలో గర్భాశయం పక్కన వుండే "ఫెలోపియన్ ట్యూబులు" "ఓవరీస్" వ్యాధిగ్రస్తం కావటం వల్ల పొత్తి కడుపులో నొప్పి వస్తుంది. ఇటువంటి వారిలో జ్వరం, వణుకు కూడా వుండవచ్చు. కొందరిలో ఇలా వచ్చిన వాపులు తేలికగా తగ్గిపోతే మరికొందరిలో చీము గడ్డలుగా మారతాయి.

గనేరియా వంటి సుఖ వ్యాధులు వచ్చిన వారిలోనూ, నాటు డాక్టర్లు మంత్రసానులతో వైద్యం చేయించుకున్నప్పుడు, శుభ్రమైన పద్ధతిలో కాన్పు చేయనప్పుడు, ఇతరత్రా రహస్యావయవాలకి వ్యాధులు వచ్చినప్పుడు "ఫెలోపియన్ ట్యూబులు" ఓవరీస్ చీము గడ్డలుగా మారతాయి.

పై విధంగా చీముగడ్డలు తయారై పొత్తికడుపులో నొప్పి కలుగుతున్నప్పుడు అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా పరిస్థితి ఏదైనదీ నిర్ధారించుకోవచ్చు. చీముగడ్డలు మొదటి పరిస్థితిలో కొందరికి మందులతో తగ్గిపోతే మరికొందరికి ముదిరి ఆపరేషను వరకు దారి తీసే ప్రమాదముంది. పొత్తి కడుపులో పేగులు వాచినపుడు సెక్స్‌లో బాధ అనిపిస్తుంది. అందుకే అటువంటి ఆడవారు భర్తకి దూరంగా మసలుతారు. పడకగదిలో భర్తతో విముఖంగా ఉంటారు. దానికి కారణం శారీరక రుగ్మతే కాని మానసిక విముఖత కాదు. అది అర్థం చేసుకొని కొందరు భర్తలు భార్యల్ని అనుమానిస్తారు మిస్టర్ శేఖర్! మీ విషయంలోనూ అంతే జరిగింది. గతంలో అరుణకి ఏప్రేమ కథలూ లేవు."

శేఖర్ మళ్ళీ చప్పున తల దించుకున్నాడు. ఆత్మ న్యూనతాభావంతో అతని ముఖం ఎర్రబడింది.

డా॥ అమృతవల్లి మళ్ళీ ఇలా అంది-"కొందరికి మూత్రకోశంలో ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా పొత్తి కడుపులో నొప్పి వస్తుంది. ఆపైన పొత్తి కడుపు బిగదీయడం, బి.పి డౌన్ అవడం, పల్స్ అందక పోవటం జరుగుతుంది. సాధారణంగా గర్భాశయంలో కాకుండా ఫెలోపియన్ ట్యూబులో గర్భం దాల్చటం జరిగితే ఇటువంటి పరిస్థితి కలుగుతుంది. ఫెలోపియన్ ట్యూబులో రెండు మూడు నెల్ల పిండం ఎదిగి ట్యూబు పగిలిపోవడం జరుగుతుంది. అదే పొత్తి కడుపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. అరుణ విషయంలో బహుశా అదే జరిగి అబార్షన్ అయివుంటుంది. మంచి గైనకాలజిస్ట్‌కి చూపించకుండా తాయారమ్మగారు ఆవిడకి తెలుసున్న నాటుమంత్రసానితో వైద్యం చేయించారు. దాంతో అరుణకి లోపల చీముగడ్డలు అయ్యాయి. నొప్పితో పాటు వణుకు, జ్వరం మొదలయ్యాయి. తయారమ్మగారూ! మీ కూతురికైతే మీరు ఇలా అశ్రద్ధ చేస్తారా? డబ్బు కోసం చూసుకుంటారా? పైగా ఆ మంత్రసాని చెప్పుడు మాటలు మిడి మిడి జ్ఞానం నిజం అని నమ్మి మీ అబ్బాయి మనసుకి కూడా విషం ఎక్కించారు..." ఈ మాటలు కాస్త తీవ్రంగానే అంది అమృతవల్లి.

ఈసారి శేఖర్‌తో పాటు తాయారమ్మ తల దించుకుంది. "పెళ్ళయిన ఏ స్త్రీకి అయినా బహిష్టు రాకుండా వున్నా, ఒక వేళ నెలనెలా బహిష్టులు వచ్చినా బ్లీడింగ్ సరిగ్గా అవకపోయినా అకస్మాత్తుగా పొత్తి కడుపులో నొప్పి వచ్చినప్పుడు గర్భాశయంలో కాకుండా పక్కనే వుండే పేగులో గర్భం వచ్చి వుండవచ్చునని అనుమానించాలి. వెంటనే అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకుని పరిస్థితిని తెలుసుకోవాలి. అలాగే భార్యాభర్తల కలయిక సమయంలో కూడా నొప్పి వస్తే, పరీక్షలు చేయించుకోవాలి. కారణాన్ని బట్టి తగిన చికిత్స పొందాలి. ఇన్‌ఫెక్షన్ వల్ల ఏర్పడే రుగ్మతలన్నీ అల్ట్రా సౌండ్ స్కానింగ్ వల్ల బయట పడతాయి. చికిత్సతో రోగం అంతం అయి స్వస్థత చేకూరుతుంది" చెప్పటం ఆపి అమృతవల్లి శేఖర్‌కేసి, తయారమ్మకేసి చూసింది.

"మిస్టర్ శేఖర్ మీ భార్య అరుణ మీరు అనుకునేలాంటి అమ్మాయి కాదు. అనవసరంగా ఆమె మనస్సుని విరిచి ఆత్మహత్యకి పాల్పడేలా ప్రవర్తించారు. మీలాంటి విద్యావంతుడికి ఇది తగునంటారా? నేనేదో అరుణ మీది ప్రేమతోనే స్త్రీ పక్షపాతిగా ఈ మాటలు చెప్పడం లేదు. మీరు మీకు తెలిసిన ఏ గైనకాలజిస్ట్‌నైనా సంప్రదించండి. ఎవరైనా నేను చెప్పిన అంశమే చెప్తారు. ఒక నెల్లాళ్ళు అరుణని ఇక్కడే అంటే పుట్టింట్లో వుంచండి. నేను మంచి వైద్యం చేస్తాను. ఆమెకి మళ్ళీ మళ్ళీ కడుపు నొప్పి రాకుండా నయం చేసి పంపుతాను. మళ్ళీ ఈ రోజు నాటికి పండంటి బిడ్డని ఎత్తుకుంటుంది. లేదూ మీరు మీకు తెలుసున్న డాక్టరుకి అరుణని చూపించినా సరే. అంతేగాని మిడి మిడి జ్ఞానంతో అవివేకంతో మూర్ఖుడిలా ప్రవర్తించి ఆమె బ్రతుకుని బలి చెయ్యకండి" అంటూ కోపంతో విసురుగా అక్కడ్నించి లేచి వెళ్ళిపోయింది డా॥ అమృతవల్లి.

అరుణ తల్లి రవణమ్మ కూడా లేచి డాక్టరు ఛాంబరులోకి వెడుతుంటే తాయారమ్మ అనుసరించింది. సిగ్గుతో అవమాన భారంతో ముఖమంతా మేఘాలు ఆవరించినట్లు విషాదం అలుముకుంటుంటే బాధతో వేదనతో అరుణ రెండు చేతులు పట్టుకుని అనలేక అనలేక మాటలు కూడా గట్టుకుంటున్నట్లు అన్నాడు శేఖర్. "అరుణా! మై హార్ట్...నన్ను క్షమించు. నిజంగా నేను చదువుకున్న మూర్ఖుడ్ని."

※

## పాయసం పద్యాలు

**భో**జనమా ఇరవై, రుచి మాత్రం
కరువోయ్
కాఫీ టిఫెనూ అంతే రేటు, కడుపు నిండని
సాపాడు
సంసారం లేపోతే ఇది రోజూ తప్పని
గ్రహపాటు
డొటెందుకు బ్రదరూ! పెళ్ళికి వేసేయ్
టెండరూ!!

### దిక్కులేని దేవుళ్ళు!

వెలుగదు గుడిలో దీపం, ధూపం
ఉండదు వేళకు నైవేద్యం, ఖాద్యం
ఏమౌతుందో మడి మాన్యాల ఆదాయం
ఈ దేవుళ్ళకు నోరైనా లేనట్లున్నది పాపం!

శివుడికి శూలం, మాధవుడికి చక్రం
ఉంటేనే మాటిన్నారు ఆకాలం!
నోట్లో నాలుక లేకపోతే మాత్రం
ఇది నెత్తిన టోపీ పెట్టే కలికాలం!

### కవి ఎలుకల బాధ!

పుస్తకాలు అచ్చేశా, లైబ్రరీ
'బ్యాన్'తో బస్తాలకు కుక్కేసా, దిగులుపడి
రాత్రిళ్ళు మూషికాలు, కచేరీ
కాగితాలు నమిలేసి చేస్తాయి సందడి!

కిటుకులన్నీ చేశా, అటకలపై
కెక్కించా, దాచా బీరువాల్లో పుస్తకాలు
బోనుకొన్నా, పిల్లిని తెచ్చా
ఇక సరే అనుకుంటే మళ్ళీ మామూలే
మూషికాలు!

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**